# సంబరంగా 'తాజా' ఉగాది

ఆటపాటలు... శాస్త్రీయ నృత్యాలు... బాలల కేరింతల మధ్య జాక్సన్‌విల్ తెలుగుసంఘం(తాజా) సారథ్యంలో సర్వధారి ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జ్యోత్స్న జ్యోతిని ప్ర



జ్వలన చేశారు. వుదకోడి రమేష్ ప్రార్థన గీతమాలపించగా నోరి రాధిక, చెరువు వాణి, తెన్నేటి భారతి, శ్రీవత్స కార్తీక్‌లు 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గాన కచేరి చేశారు. అనంతరం క్రికెట్, వాలీబాల్, చిన్న పిల్లల, మహిళా క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు రెడ్డిక్‌రే, లైర్డ్‌బిల్‌లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటదుర్గ, గోవడ మహేంద్ర, కండ్లకుంట రాధిక... తదితరులు పాల్గొన్నారు. సర్వధారి ఉగాది నుత్సవాల అధ్యక్షుడు దావులూరి రవి నూతన కమిటీని సభకు పరిచయం చేశారు. త్వరలో ఓర్లాండోలో జరగనున్న ఫ్లోరిడా తెలుగు సంబరాలు గురించి మదాల రవి సభికులకు వివరించారు. అనంతరం ప్రదర్శితమైన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శాస్త్రీయ



నృత్యాలు, లలిత నృత్యాలు, సినీ పాటల నృత్యాలు, నాటికలను ప్రదర్శించారు. కార్యక్రమాలకు వ్యాఖ్యాతలుగా ఉలిశెట్టి నర్సి, ఈశ్వర్ సంధ్య, మిరియాల శ్రీప్రియ, కాటేవల్లి పద్మ, రఘు సాగిలిలు వ్యవహరించారు. కాకర్ల అరుణ, సాయి విశ్వనాథ, దయాకర్‌రెడ్డి, పాచా పద్మ, గంగిడి మురళి, కండ్లకుంట రాధిక సారథ్యంలో సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీనివాసు, ఆదిత్యవర్మ, జనార్థన్, దొర, శ్రీధర్, పద్మ, మురళి, విశ్వనాథ, అరుణ,




# షికాగోలో 'ఆటా' దినోత్సవం

గ్రేటర్ షికాగోలోని లెమంట్ హిందూ దేవలయంలో అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 'ఆటా దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ షికాగో సహకారంతో ఈ ఉత్సవాలను జరపడం విశేషం. న్యూవార్క్‌లో జరగబోయే ఆటా వేడుకలకు సన్నాహాలుగా ఈ దినోత్సవాన్ని జరిపారు. ఆటా ట్రస్టీ రోహిణి బొక్క అతిథులకు స్వాగతం పలికారు. ప్రకాశ్, సంతోష్‌టాటాల గణనాథుని ప్రార్థనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆటా ప్రెసిడెంట్‌గా ఎన్నికయిన జితేంద్రరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. కమల చిమట, రమణమూర్తి యడవల్లిలు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో భాగంగా మొదట కూచిపూడి రూపకం 'శృంగారలహరి'ని హేమ యద్దనపూడి సారథ్యంలోని




కూచిపూడి నృత్య అకాడమీ విద్యార్థులు ప్రదర్శించారు. సాహితీ గంగవరపు, కావ్య కోనేరు. నిత్య, నిధి దేవరపల్లి, అక్షత, దివ్యజాస్తి, స్నేహ కోడేరు, సుప్రియ... తదితరులు ఈ నృత్యప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం వర్షంలోని పాటకు రెయ చూడ చక్కని నృత్యం చేసింది. తరువాత నీ స్నేహం చిత్రంలోని పాటకు శోభ తమన్న కూచిపూడి నాట్య విహార్‌కు చెందిన విద్యార్థులు శృతి, ప్రణతి, శశి, శృతి మోత్కురిలు నృత్యం చేశారు. 'శంకర్‌దాదా జిందాబాద్'లోని పాటకు రోనిత్ ఆకృతి చేసిన నృత్యం అందర్ని అలరించింది. తరువాత ఆటా సంబరాలు పేరుతో ప్రదర్శితమైన నాటిక అందర్ని నవ్వుల్లో ముంచెత్తింది. ఈ నాటికలో శ్యామ్ పప్పు, రోహిణి బొక్క రమణమూర్తి... తదితరులు ప్రధాన పాత్రధారులుగా నటించారు. తరువాత 'యమదొంగ' చిత్రంలోని పాటకు అనూప్ కిలానీ నృత్యం చేయగా హరినాథ్ పొలకచర్ల భారత, భాగవతాల్లోని అనేక పద్యాలను పాడివినిపించారు. శీతల్ దననికి చెందిన తరన డ్యాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు కథక్ నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం సంప్రదాయ తెలుగుభోజనాన్ని అతిథులకు వడ్డించారు.ప్రసాద్ కొమ్మరాజు, కౌశిక్ రాం కొమ్మరాజు, అల్కాలు సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక లక్ష డాలర్లు విరాళాల రూపంలో వచ్చాయని నిర్వాహకులు ప్రకటించారు. ఆద్యంతం ఆసక్తిగా సాగిన ఈ కార్యక్రమంలో ఆటా అధ్యక్షుడు డా. చంద్రారెడ్డి, ఆటా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికయిన జితేంద్రరెడ్డి, హరినాథ్ పులిచర్ల, హనుమంతరెడ్డి, భారతి పుల్లూరు, చంద్రశేఖర్‌రెడ్డి, రోహిణి బొక్క హరిందర్ పులియా, నరేందర్, డా. శ్రీరామ్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కరుణాకర్, చల్మ బండారు... తదితరులు పాల్గొన్నారు. త్వరలో జరగబోయే ఆటా సభల వివరాలను డా. బలరాంవమ్మి సభికులకు వివరించారు. రమణమూర్తి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.